


ఏఐసీసీ పరిశీలకుడిని సన్మానిస్తున్న మంత్రి తుమ్మల

ఏఐసీసీ పరిశీలకుడిని కలిసిన మంత్రి తుమ్మల

- జిల్లా రాజకీయాలపై చర్చ
- నూతన అధ్యక్షుడి ఎన్నికపై పలు సూచనలు

ఖమ్మం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఏఐసీసీ పరిశీలకుడు మహేంద్రన్‌ను జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కలిశారు. ఉదయం పార్టీ ఆఫీసుకు వచ్చిన మంత్రి తుమ్మలకు.. నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి, మిక్కిలినేని నరేంద్ర, చోటాబాబా, శ్రీనివాసరెడ్డి తదితరులతో కలిసి మంత్రి తుమ్మల ఏఐసీసీ పరిశీలకుడిని సన్మానించారు. ఆ తర్వాత జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసీసీ పరిశీలకుడితో మంత్రి తుమ్మల ఏకాంతంగా భేటీ అయ్యారు. జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులతో పాటు రాష్ట్ర, జిల్లా రాజకీయాల్లో తన అనుభవాన్ని పరిశీలకుడికి తెలిపారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక విషయంలో మంత్రి తుమ్మల.. పరిశీలకుడు మహేంద్రన్‌కు పలు సూచనలు చేసినట్టు సమాచారం. ఆ తర్వాత మంత్రి తుమ్మల హైదరాబాద్‌కు తిరుగు పయనం అయ్యారు.









ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి ఖమ్మం KHAMMAM
సోమవారం 20 అక్టోబరు 2025



మద్యం దరఖాస్తుల గడువు పెంపు

- ఈనెల 23వరకు దరఖాస్తులు స్వీకరణ
- 27న కలెక్టర్ సమక్షంలో లాటరీ
- ఆదేశాలు జారీ చేసిన ఎక్సైజ్ శాఖ రాష్ట్ర కమిషనర్ హరికిరణ్

8



దివ్యకాంతుల దీపావళి నేడు

- జోరుగా బాణసంచా విక్రయాలు
- ఇంటింటా లక్ష్మీపూజలకు ఏర్పాట్లు
- రంగురంగుల పూలు, మామిడి తోరణాలతో అలంకరణ
- పేలుతున్న టపాసుల ధరలు
- 40 శాతం పెరిగిన రేట్లు
- ప్రజలకు ప్రముఖుల పండుగ శుభాకాంక్షలు

ఖమ్మం ఖానాపురంహవేలీ/ ఇల్లెందు/కొత్తగూడెం సాంస్కృతికం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి అంటే దీపాల వరుస.. పటాకుల మోతలు.. కాకరపూల కాంతులు.. భూచక్రాల వెలుగులు.. చిచ్చుబుడ్ల జిలుగులు.. పసందైన పిండివంటలే కాదు.. అల్లరి పిల్లలు, పిల్లల్లా మారే పెద్దలు, కేరింతలు, తుళ్లింతలు కలగలిసిన పండుగ దీపావళి. వెలుగు పూల వేడుక చీకట్లను పారదోలి వెలుగులను నింపే దివ్వెల పండుగ దీపావళికి ఉమ్మడి జిల్లావాసులు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఇళ్లను శుద్ధి చేసి రంగురంగులా పూలు, మామిడాకుల తోరణాలతో అలంకరించుకున్నారు. కుటుంబసభ్యులు, బంధువులతో ప్రతి ఇల్లూ శోభను సంతరించకోగా.. లక్ష్మీ పూజలు, నో ములకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ ఏడాది దీపావళి టపాసుల ధరల మోత మోగుతోంది. దివ్వెల పండుగ దీపావళి పర్వదినాన్ని అత్యంత వైభవంగా జరుపుకునేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లావాసులు సిద్ధమయ్యారు. విజయానికి ప్రతీకగా, చీకట్లను పారదోలి జీవితాల్లో వెలుగుల నింపే పండుగగా ఘనంగా జరుపుకుంటారు. కుటుంబ సభ్యులకు తోడు బంధుమిత్రులు తరలిరావడంతో ఇళ్లన్నీ సందడిగా మారాయి. పూజా సామగ్రి, ప్రమిదల అమ్మకాలతో ప్రధాన రహదారులు రద్దీగా మారాయి. కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. ఇక దీపావళి అంటే పటాకుల మోత. ప్రతి ఇంటింటా సందడే సందడి. బట్టల వ్యాపారాలు, కిరాణా వ్యాపారాలు, దీపావళి పటాకులు, పువ్వులు మొదలుకొని నోము ల సామగ్రి వరకు అన్నింటికీ మంచి గిరాకీ ఉంటుంది. పర్యావరణ హిత దీపావళి ఆనందమే కాదు ఆరోగ్యం కూడా. ప్రమాదకరమైన రసాయనాలతో నిండిన పటాకులు పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తాయి. వాటి పొగ వల్ల ఊపిరితిత్తుల సమస్య విపరీతమైన శబ్దాలతో చెవులు దెబ్బతినే ప్రమాదం ఉంది. పర్యావరణానికి హాని కలిగించే పటాకులకు నో చెప్పి దీపాలంకరణలతో ఎకో ఫ్రెండ్లీ క్రాకర్స్‌ను కూడా చాలా తక్కువ వినియోగిస్తూ పండుగను జరుపుకుందాం.

లక్ష్మీ పూజలు..

దీపావళి పండుగను వ్యాపారవర్గాలు ఘ నంగా నిర్వహిస్తాయి. లక్ష్మీ కటాక్షం లభించాలని ధనలక్ష్మికి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా

(మిగతా 7వ పేజీలో)



ప్రజలు సిరిసంపదలతో వర్ధిల్లాలి

పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



ఖమ్మం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): తెలంగాణ ప్రజలు, రైతులు సిరి సంపదలతో వర్ధిల్లాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో దీపావళితో కొత్త వెలుగులతో వికసించాలని ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. ప్రజలందరితో పాటు రైతుల జీవితాల్లో ఆనందపు ప్రగతి కాంతులు వెల్లివిరియాలని కోరారు. దీపావళి పండుగ నుంచే రైతుల పంటలు చేతికి రావడం జరుగుతుందన్నారు.



కల్లూరులో ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టరేట్ కార్యాలయం

- మంత్రి తుమ్మలకు ప్రతిపాదన అందించిన సబ్ కలెక్టర్
- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతా : మంత్రి తుమ్మల

7

పాల ఉత్పత్తుల్లో.. మహిళలను దేశంలోనే ఆదర్శంగా నిలుపుతాం

- ఇందిరా డెయిరీ ఏర్పాటు నా చిరకాల స్వప్నం
- ఏడాదికి మహిళలు రూ.1000 కోట్ల సంపాదనే లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

7


పెనుబల్లి మండలం ముత్తగూడెం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తున్న ఏసీబీ అధికారులు

ఏసీబీ సోదాల కలకలం

- ఉమ్మడి జిల్లాలో పలు చెక్‌పోస్టులపై ఏసీబీ దాడులు
- రూ. వేలల్లో నగదు స్వాధీనం
- అధికారుల అదుపులో పలువురు అనధికార సిబ్బంది

అశ్వారావుపేట/ పాల్వంచ రూరల్/ పెనుబల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు చెక్‌పోస్టులపై ఏసీబీ అధికారులు శనివారం అర్ధరాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించడం కలకలం రేపింది. అశ్వారావుపేట, పాల్వంచతో పాటు ముత్తగూడెం వద్ద గల ఆర్టీఏ చెక్‌పోస్టుల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. అదీ ఏకంగా గంటల తరబడి..! ఈ సందర్భంగా ఆయా చెక్‌పోస్టుల్లో లెక్కల్లో లేని వేలాది రూపాయల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే (మిగతా 7వ పేజీలో)







ఆంధ్రజ్యోతికి వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు
రేవంతన్నది.. ప్రజా ప్రభుత్వం...
తుమ్మలన్నది.. రైతు రాజ్యం...
అభివృద్ధిలో ఆదర్శం... అందరి సంక్షేమమే లక్ష్యం...
రాష్ట్రంలోనే మోడల్ సిటీ, సూపర్ సిటీ,
లివింగ్ సిటీ... మన ఖమ్మం...
ఖమ్మం ఎమ్మెల్యేగా, రాష్ట్ర వ్యవసాయ
మార్కెటింగ్ సహకార, చేనేత శాఖా
మంత్రిగా రెండేళ్ళలో రెండువేల కోట్ల తో
ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి... మంత్రిగా
రాష్ట్ర రైతన్నలకు, రుణ మాఫీ
రైతు భరోసా, వరి పంటకు బోనస్,
గిట్టుబాటు ధరలతో
రైతన్న కుటుంబాలలో వెలుగులు...
ఇది మన ఖమ్మం గుమ్మంలో అభివృద్ధి పరుగులు....
తుమ్మల అన్నతోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా
అభివృద్ధి, సంక్షేమం సాధ్యం...
ఖమ్మం నియోజకవర్గ మరియు
ఉమ్మడి జిల్లా ప్రజలకు
దీపావళి శుభాకాంక్షలు...
ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

30న అయ్యప్పస్వామి మహా పడిపూజ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సత్తుపల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 30వ తేదీన పట్టణ శివారుల్లోని శ్రీ హరిహరాత్మజ అయ్యప్పస్వామి ఆలయ దశమ వార్షికోత్సవం సందర్భంగా టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ఆలయ ఆవరణలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కేరళ తంత్రి బ్రహ్మశ్రీ మధుసూదన్ నంబూద్రి, ఆలయ అర్చకులు వెంకట సురేష్ ఆచార్యులచే నిర్వహించే ఈ పడిపూజలో దీక్షాధారులు, భక్తులు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో ద్రోణంరాజు మల్లిఖార్జునశర్మ, బొంతు శ్రీనివాసరావు, క్రాంతి శ్రీను, మానస నాని, ఉడతనేని మధు, కొత్తూరు కోటేశ్వరరావు, మట్టా శివ, సురేష్, దొడ్డా అమ్ములు, సాయి, గిరిధర్, మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

దివ్యకాంతుల దీపావళి నేడు

(5వ పేజీ తరువాయి)

వస్తోంది. దీప జ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు. మహిళలందరూ ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నుంచి కార్తిక మాసమంతా సంధ్యా సమయంలో మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగిస్తారు. దీపావళి ఋతువులు మారే సమయంలో వస్తుంది. బంధువులంతా ఒక చోటికి చేరుతారు. కొత్తగా పెళ్లిళ్ల చేసిన కుటుంబాల్లో కూతురిని, అల్లుడిని ఇంటికి ఆహ్వానిస్తారు. రకరకాల పిండి వంటకాలు చేస్తారు. మహిళలు నోములు, వ్రతాలు చేస్తారు. అలా అప్పటి నుంచి ప్రజలు దీపావళి రోజు లక్ష్మీదేవి పూజలు నిర్వహిస్తారు. దీపావళి రోజు మహాలక్ష్మిని పూజించేవారికి సర్వ సంపదలు చేకూరుతాయని విశ్వాసం.

● పటాకులు కాల్చే సమయంలో జాగ్రత్త

పటాకులు కాల్చే సమయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. పెద్దపెద్ద బాంబులు కాల్చేప్పుడు దూరంగా ఉండాలి. వీలైనంత వరకు వాటిని కాల్చకుండా ఉండడమే మేలు. చిన్నపిల్లలను బాంబులు కాల్చే చోటుకు రానివ్వొద్దు. వారికి స్థాయిని బట్టి కాల్చే అవకాశం ఇవ్వాలి. తల్లిదండ్రులు, బంధువులు గమనిస్తుండాలి. పొగ ఎక్కువగా వచ్చే పటాకుల వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది. దమ్ము, దగ్గు ఉన్న వారిని దూరంగా ఉంచితే మంచిది. ముఖ్యంగా మహిళలు, బాలికలు కాటన్ దుస్తులు ధరిస్తే మంచిది. స్కిల్ చీరెలు, దుస్తుల వల్ల చిన్న నిప్పురవ్వ మీద పడినా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. జాగ్రత్తలు తీసుకుని దీపావళీని రంగులమయంగా చేసుకోవాలని కోరుకుందాం.


ఖమ్మంలో టపాసులు కొనుగోలు చేస్తున్న దృశ్యం

● ప్రజలకు ప్రముఖుల దీపావళి శుభాకాంక్షలు



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు, రేణుకాచౌదరి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి), ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్‌రెడ్డి, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, జితేష్ వి పాటిల్ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ జరుపుకొంటామని పేర్కొన్నారు. ప్రజలందరి జీవితాల్లో ఆనందపు ప్రగతి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సుఖశాంతులతో, సిరిసంపదలతో తులతూగాలని మనసారా కోరారు.

పాల ఉత్పత్తులలో మహిళలను దేశంలోనే ఆదర్శంగా నిలుపుతాం

▸▸ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క


ఇంటిగ్రేటెడ్ పాఠశాల మ్యాపులను పరిశీలిస్తున్న భట్టి విక్రమార్క

బోనకల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పాల ఉత్పత్తులలో మధిర నియోజకవర్గ మహిళలను దేశంలోనే ఆదర్శంగా నిలుపుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క స్పష్టం చేశారు. బోనకల్ మండలంలో ఆదివారం ఆయన పర్యటించారు. ముందుగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యాతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భవిష్యత్ తరాలకు తరగని ఆస్తి విద్య మాత్రమేనని, నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాఠశాలకు అనుసందానంగా చేపట్టనున్న రహదారుల నిర్మాణాలకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. బోనకల్‌లో మహిళా పాడి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టీ మాట్లాడుతూ ఇందిరా డెయిరీ ఏర్పాటు చిరకాల స్వప్నం అని, సాధ్యమైనంత తొందరలోనే డెయిరీ పరిశ్రమను బోనకల్‌లో ఏర్పాటు చేస్తామన్నారు. అమూల్, విజయ డైరీలు, హెరిటేజ్ పరిశ్రమలకు పోటీగా ఇందిరా డెయిరీని దీటుగా నిర్వహిస్తామని తెలిపారు. ఏడాదికి మహిళలు పాల ఉత్పత్తుల పై రూ. 1000 కోట్ల ఆర్జించడమే లక్ష్యమని, వారిని కోటీశ్వరులుగా చేయడమే తమ అభిమతంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో నర్సింహారావు, డీఆర్‌డీవో ఆర్.సన్యాసయ్య, రాష్ట్ర హస్తకళలు, గిడ్డంగుల సంస్థల చైర్మన్లు నాయుడు సత్యనారాయణ, రాయల నాగేశ్వరరావులు, ఏఎంసీ చైర్మన్లు బండారు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో రూ.49 కోట్లతో.. ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టరేట్ కార్యాలయం

ఖమ్మం, అక్టోబరు19 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి)/ కల్లూరు : జిల్లాలోని కల్లూరులో ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్‌కలెక్టర్ కార్యాలయం నిర్మాణం కానుంది. జిల్లా కలెక్టరేట్ తరహాలో సబ్‌కలెక్టరేట్‌లో అన్నిశాఖల కార్యాలయాలు ఉండేలా 10ఎకరాల్లో రూ.49కోట్లతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే సంకల్పంతో కల్లూరు సబ్‌కలెక్టర్ కార్యాలయం అధునాతన వసతులతో నూతన భవనానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ప్రతిపాదనలను మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్ స్వయగా కలిసి ఆదివారం అందించారు. గతంలో మంత్రి తుమ్మల నూతన సబ్‌కలెక్టర్ కార్యాలయానికి ప్రతిపాదనలు సిద్ధంచేయాలని ఆదేశించడంతో అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సబ్‌కలెక్టర్ చొరవ తీసుకుని సిద్ధం చేసి అందించారు. కల్లూరు సబ్‌కలెక్టర్ కార్యాలయం పరిధిలోని మండలాల ప్రజలకు సత్వరం సేవలందించేలా అవసరమైన వసతులు ఈ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సమావేశ హాలు, రికార్డులు భద్రపరిచే గదులు, పచ్చదనంతో పాటు మహిళ సంక్షేమం, పౌరసరఫరాలు, వ్యవసాయం, పంచాయతీరాజ్, విద్య తదితర విభాగాలతో ప్రజలకు సౌకర్యాలు కలిగేలా రూపకల్పన చేశారు. సబ్‌కలెక్టర్‌నివాసం కూడా రూ2.50కోట్లతో క్యాంపు కమ్ నివాస గృహం కూడా ప్రతిపాదన చేశారు. సబ్‌కలెక్టర్ ఆదివారం అందించడంతో.. ఈ ప్రతిపాదనలలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాపాలన సజావుగా ప్రజలకు అందించేందుకు ఈకొత్త సబ్‌కలెక్టర్ కార్యాలయం నిర్మాణం జరగనుందని తుమ్మల తెలిపారు. అలాగే ఎన్ఎస్‌పీ భూముల ఆక్రమణలు తొలిగించాలని సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల్లోని చెరువులను పునరుద్ధరించాలని సబ్‌కలెక్టర్‌ను ఆదేశించారు. సత్తుపల్లి మండలంలోని వేశ్యకాంతల చెరువుపై సర్వే చేపట్టి చెరువను పరిరక్షించాలని, చెరువు భూము లు కబ్జాకాకుండా వేంసూరు మండలం కుంచపర్తి గ్రామరాశి భూములపై సర్వే చేపట్టి వాటి కబ్జాలు తొలిగించాలని ఆదేశించారు.

పౌరుల చేతిలో వజ్రాయుధం సమాచార హక్కు చట్టం


సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ శ్రీనివాసరావు

ఖమ్మం చర్చికాంపౌండ్, అక్టోబరు19 (ఆంధ్రజ్యోతి): 2005లో ఏర్పాటు చేసిన సమాచార హక్కుచట్టం ప్రతీ పౌరుడి చేతిలో వజ్రాయుధమని, సమాచారహక్కు చట్టంపై అవగాహనతో ఉపయోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కుచట్టం కమిషనర్ పీవీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని జడ్పీ సమావేశ మందిరంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమాచారహక్కు చట్టంపై అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతీ పౌరుడికి పౌర సమాచార అధికారి నిర్ణీత గడువులోగా సమాచారం అందించాలని తెలిపారు. తొలుత నగరంలోని జడ్పీసెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు బానోత్ బద్రునాయక్, అంబేడ్కర్ ప్రజాసేవ సంఘం జాతీయ నాయకుడు లింగాల రవకుమార్, డేవిడ్‌రాజ్, బెల్లంకొండ శ్యామల పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్-17 బాస్కెట్‌బాల్ జట్లు సిద్ధం


ఎంపికైన బాస్కెట్‌బాల్ బాలుర జట్టు

ఖమ్మం స్పోర్ట్స్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో ఆదివారం అండర్-17 బాల, బాలికల బాస్కెట్ బాల్ జట్లను ఎంపిక చేశారు. ఎంపికకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల నుంచి సుమారు 101 మంది క్రీడాకారులు హాజరైనారు. ఈ ఎంపికల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికలను ఎస్‌జీఎఫ్ సెక్రటరీ వై.రామారావు, బాస్కెట్‌బాల్ సంఘ బాధ్యులు రమణ తదితరులు సమీక్షించారు.

టీసీఏ జిల్లా అధ్యక్షుడిగా కూరపాటి ప్రదీప్

ఖమ్మం స్పోర్ట్స్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ప్రముఖ చిన్నపిల్లల డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్‌ను నియమించారు. ఈమేరకు ఆదివారం ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి ధరం గురువారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా టీసీఏ కార్యదర్శిగా వీరేష్‌గౌడ్‌ను నియమించారు. జిల్లా క్రికెట్ సంఘానికి ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను ఆయన అభినందించారు.

భట్టి క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించిన వారిపై కేసు నమోదు

ఖమ్మంక్రైం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలోని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం ముట్టడించేందుకు యత్నించిన పలువురిపై టుటౌన్ పోలీసులు కేసునమోదు చేశారు. తెలంగాణ గిరిజన డైలీవేజెస్ ఎంప్లాయిస్ యూనియన్ వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన సిబ్బంది భట్టి క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించారు. ఈ విషయం తెలిసిన టుటౌన్ పోలీసులు వారిని ఆపేందుకు ప్రయత్నించగా వారు ఆగకుండా క్యాంపు కార్యాలయం వద్దకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. దీంతో పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వీరిలో మోదుగు సత్యాపతి, పాతకోటి మరియమ్మ, ఉండం రాధ, సుశీల, యల్లమ్మతో పాటు మరి కొందరిపై కేసు నమోదు చేసినట్టు టుటౌన్ పోలీసులు తెలిపారు.

పాన్‌షాపులో చోరీ

రూ.50వేల విలువైన సరుకు, రూ.14వేల నగదు అపహరణ

వేంసూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వేంసూరు సెంటర్‌లోని ఓ పాన్‌షాపులో శనివారం రాత్రి చోరీ జరిగింది. వేంసూరుకు చెందిన తాటి క్రింది కొర్రాజులు ఆదివారం ఉదయం పాన్‌షాపు షట్టర్ తాళాలు తీసేందుకు రాగా షట్టర్ తెరిచి ఉండడంతో.. లోపలికి వెళ్లిచూడగా రూ.50వేల విలువైన సిగరేట్ బండిళ్లు, రూ.14వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించాడు. ఈ చోరీపై బాధితుడు కొర్రాజులు వేంసూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీస్‌స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్న పాన్‌షాపులో చోరీ జరగడంతో స్థానికులు ఆందోళన చెందుతు న్నారు. ఇదిలా ఉంటే గత కొన్నిరోజులుగా వేంసూరు, మర్లపాడు గ్రా మాల్లో వరుస చోరీలు జరుగుతున్నా పోలీసులు గస్తీ తిరగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఏసీబీ సోదాల కలకలం

(5వ పేజీ తరువాయి)

చెక్‌పోస్టుల్లో పలువురు అనధికార సిబ్బంది ఉన్నట్టు గుర్తించి.. వారిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఆర్‌టీఓ(రవాణా) చెక్‌పోస్టుపై శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజామున 5.30 గంటల వరకు ఏసీబీ డీఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో ఒక్కసారిగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 23వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే ముగ్గురు అనధికారంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. దాదాపు 10మంది ఏసీబీ అధికారుల బృందం ఈ దాడుల్లో పాల్గొన్నారు. అలాగే ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులోని ఖమ్మంజిల్లా పెనుబల్లి మండలం ముత్తగూడెం చెక్‌పోస్టుపై శనివారం అర్ధరాత్రి ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా శనివారం అర్ధరాత్రి 12.30 గంటల నుంచి ఆదివారం ఉదయం 9.30గంటల వరకు కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. రికార్డుల్లో నమోదు కాని రూ.6660నగదును సిబ్బంది వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ సిబ్బంది ద్వారా అక్రమంగా వసూళ్ల జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రమేష్ మాట్లాడుతూ.. చెక్‌పోస్టు మీదుగా రాకపోకలు సాగించే వాహనాలు ఓవర్‌లోడ్, పర్మిట్‌లు, ఇతరత్రా లోపాలు వెలుగులోకి రాకుండా కొందరు సిబ్బంది అనధికారిక వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. అనుమతులు లేకుండానే అనధికార సిబ్బందిని ఈ వ్యవహారం కోసం ఉపయోగిస్తున్నారని తనిఖీల్లో వెలుగు చూసిందని డీఎస్పీ తెలిపారు. ఈ సోదాలపై పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన తెలిపారు.

ఎలాంటి హడావుడి లేకుండా.. సాదాసీదాగా వచ్చి..

అది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని నాగారం కాలనీ వద్ద ఉన్న ఆర్టీవో చెక్‌పోస్టు. శనివారం సమయం అర్ధరాత్రి 12:30 గంటల వరకు డ్రైవర్లు, క్లీనర్లు మాత్రమే వస్తూ వెళ్తూ ఉండేవారు. అయితే ఎలాంటి హడావిడి లేకుండా నలుగురు వ్యక్తులు సాదాసీదాగా అక్కడికి వచ్చారు. అక్కడి గార్డ్ అప్రమత్తం అయ్యేలోపే ఏసీబీ అధికారులు ఆర్టీఏ చెక్‌పోస్టులోకి వెళ్లి టేబుల్‌లో ఉన్న క్యాష్, కంప్యూటర్‌ను వారి ఆధీనంలోకి తీసుకున్నారు. వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలోని బృందం పాల్వంచ ఆర్టీవో చెక్‌పోస్ట్‌పై దాడులు నిర్వహించి.. శనివారం అర్ధరాత్రి 12గంటల నుంచి ఆదివారం ఉదయం వరకు ఆకస్మికంగా సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా అనధికారికంగా 25,100 రూపాయల నగదు ఉన్నట్టు అధికారులు నిర్ధారించారు. కంప్యూటర్‌లో నమోదైన వాహనాల వివరాలను పరిశీలించారు. 24గంటల్లో ఆర్టీఏ చెక్‌పోస్టు నుంచి తిరిగిన వాహనాలు, అదనపు లోడ్ల వివరాలను సమగ్రంగా సేకరించారు. టేబుల్‌లో ఉన్న 25,100 స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సోదాలు చేసి రికార్డులను పరిశీలించి సంబంధిత నివేదికలను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఆర్టీఏ చెక్‌పోస్ట్‌లో ఉన్న అసిస్టెంట్ ఆర్టీఏకి నోటీసులు జారీ చేశారు.

బాణసంచాతో ప్రయోగాలు చేయొద్దు

వైరా, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బాణసంచాతో ఎట్టి పరిస్థితుల్లో ప్రయోగాలు చేయవద్దని వైరా అగ్నిమాపక అధికారి అమరనేని శ్రీనివాసరావు సూచించారు. బాణాసంచాను కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పెద్దల తోడు లేకుండా పిల్లలను బాణాసంచా కాల్చనివ్వొద్దని వారిని నిరంతరం పర్యవేక్షించాలని, బాణాసంచాతో ప్రయోగాలు చేయవద్దని, స్వయంగా బాణాసంచాను తయారుచేసే ప్రయత్నాలు చేయకూడదన్నారు. టపాసులను అగ్గిపెట్టెలు, లైటర్లతో వెలిగించటం ప్రమాదకరమని హెచ్చరించారు. అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

రామాశ్రీను కుటుంబానికి మంత్రి తుమ్మల పరామర్శ



రామా కళావతి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల

కూసుమంచి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు రామా శ్రీనివాసారావును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల శ్రీను తల్లి రామా కళావతి అనారోగ్యంతో మృతి చెందింది. ఈసందర్భంగా ఆదివారం దశదిన కర్మలకు హాజరైన మంత్రి తుమ్మల కళావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామా శ్రీనును ఓదార్చా రు. మంత్రి తుమ్మల వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పీసీసీ కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, తుమ్మల యుగంధర్, రామా వీరభద్రం తదితరులు ఉన్నారు.

నిరుద్యోగులకు మోడల్ పరీక్ష



బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): జనసేనా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉచిత ఉద్యోగ పోటీ పరీక్షలు ఏర్పాటు చేశారు. రఘునాథపాలెం మండలం జనసేనా పార్టీ అధ్యక్షుడు సచ్చు శ్రావంత్‌కన్న అధ్యక్షతన పాత గీతాంజలి కాలేజీలో పోటీ పరీక్షలు నిర్వహించారు. 100మంది నిరుద్యోగులకు మోడల్ పోటీ పరీక్షలు నిర్వహించారు. పోటీ పరీక్షలను నిరుద్యోగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బుక్‌లెట్‌ను సచ్చు శ్రావంత్‌కన్న, రామారావు, మురళీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నిరుద్యోగులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు నీళ్లను రాతోని చెరువుకు మళ్లించాలని వినతి



మట్టా దయానంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న పెనుబల్లి రైతులు

పెనుబల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గోదావరి నుంచి సీతారామ ప్రాజెక్టు ద్వారా పెనుబల్లి మండలానికి తరలిస్తున్న నీటితో రాతోని చెరువును నింపాలని పెనుబల్లి రైతులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌కు ఆదివారం ఒక వినతిపత్రం అందజేశారు. సీతారామ ప్రాజెక్టు కాల్వ డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం కోసం పెనుబల్లి మండలంలో అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. చెరువుకు కాల్వ ఏర్పాటు చేయకుండా సీతారామ ప్రాజెక్టు కాల్వ ద్వారా డిస్ట్రిబ్యూటరీల ద్వారా పంటపొలాలకు నీరందేలా సర్వే నిర్వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. డిస్ట్రిబ్యూటరీ కాల్వలు ఏర్పాటుచేయడం వల్ల పంటపొలాలు కోల్పోవడం తప్ప రైతులకు ప్రయోజనం శూన్యమని, కానీ చెరువుకు సీతారామ నీటిని తరలించి ప్రస్తుతం ఉన్న చెరువు అలుగు, తూములు, కాల్వకు పటిష్టపరిస్తే రెండువేల ఎకరాలకు సాగునీరందుతుందని రైతులు వినతిపత్రంలో తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా వెంకటేశ్వర్లు, కాటిని చెన్నకేశవ, మల్లెల శ్రీను, మల్లెల రాజా, శ్రీను, బొర్రా కోటేశ్వరరావు, చెన్నకేశవ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఈత ర్యాలీ

ఖమ్మం స్పోర్ట్స్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): లెఫ్ట్ కెనాల్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఈత ర్యాలీ ఉత్సాహంగా నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి వద్ద ప్రారంభమైన ర్యాలీ గొల్లగూడెం, ముత్తగూడెం, పల్లెగూడెం మీదుగా సుమారు 13 కిలోమీటర్లు సాగి నగరంలోని దానవాయిగూడెం వద్ద ముగిసింది. ర్యాలీలో సుమారు 200 మంది స్విమ్మర్లు పాల్గొని ఉత్సాహపరిచారు. ఈత రాని యువత ఇటీవల కాలంలో ప్రమాదాల బారిన పడుతున్నారని ఈత నేర్చుకోవాలంటూ పిలుపునిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో లెఫ్ట్ కెనాల్ స్విమ్మింగ్ అసోసియేషన్ బాధ్యులు శాగంటి వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు, గోపాలపురం వెంకటాచారి, సీనియర్ స్విమ్మర్లు వెగినాటి లక్ష్మయ్య, బోజెడ్ల ప్రభాకర్‌రావు, అనుముల రామిరెడ్డి, కమర్తపు గోపాలరావు, కొమ్ము విజయ్‌కుమార్, మండేపూడి సత్యనారాయణ, డీపీవో కోటయ్య, బారి శ్రీను, మంకెన శ్రీను, పాపిన్ని వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



కాలువలో ఈత కొడుతున్న స్విమ్మర్లు

మద్యం టెండర్ల దరఖాస్తు గడువు పెంపు

- ఈనెల 23వరకు దరఖాస్తుల స్వీకరణ
- 27న కలెక్టర్ సమక్షంలో లాటరీ
- ఆదేశాలు జారీ చేసిన ఎక్సైజ్ శాఖ రాష్ట్ర కమిషనర్ హరికిరణ్



దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

ఖమ్మం సంక్షేమ విభాగం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మద్యం టెండర్ల దరఖాస్తుల గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు శనివారం అర్ధరాత్రి తర్వాత ఆదేశాలు జారీ అయ్యాయి. మద్యం దుకాణాలకు కనీస దరఖాస్తు దర గతంలో రూ.2లక్షలు ఉండగా.. ఇప్పటి నోటిఫికేషన్‌లో మాత్రం రూ.3లక్షలు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు దరఖాస్తులు రాలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేవలం ఖమ్మం ఒకటో టౌన్ స్టేషన్ మినహా ఇతర ఎక్సైజ్‌స్టేషన్‌లో 60శాతానికి పరిమితమయ్యాయి. దీంతో ఎక్సైజ్‌శాఖ అధికారులు అనేక విధాలుగా వ్యాపారులతో సం ప్రదింపులు జరిపారు. ఏపీ నుంచి వచ్చిన వ్యాపారులు సైతం ఖమ్మం నగరంలోని మద్యం దుకాణాలకే దరఖాస్తు చేశారు. ముందుగా ప్రకటించిన తుది గడువు ఈనెల 18వరకు 4,043 దరఖాస్తులు అందాయి.

వాటిలో ఖమ్మం 1స్టేషన్‌కు 1169, ఖమ్మం రెండో స్టేషన్‌కు 670, నేలకొండపల్లి స్టేషన్ పరిధిలో 429, వైరా స్టేషన్ పరిధిలో 416, మధిర స్టేషన్ పరిధిలో 400, సత్తుపల్లి స్టేషన్ పరిధిలో 722, సింగరేణిలో 238 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. అయితే తెలంగాణ రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బెటర్‌గా దరఖాస్తులు నమోదు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష్యం మేరకు దరఖాస్తులు రాకపోవడంతో.. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ అధికారులు తుది గడువును పొడిగించారు. ఈనెల 23 వరకు దరఖాస్తులను స్వీకరించి ఈనెల 27న జిల్లా కలెక్టర్ల సమక్షంలో లాటరీ పద్ధతిన మద్యం దుకాణాలను రెండేళ్ల కాల పరిమితికి కేటాయించనున్నారు.

పేదల సొంతింటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం

- మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అధికారంలోకి వచ్చినా నిరుపేదలు, మధ్య తరగతి ప్రజల సౌకర్యాలు, సమస్యలు పరిష్కారం కోసమే తొలి ప్రాధాన్యత కల్పిస్తుందని, ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సొంతింటి కల సాకారమైతుందని ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 30, 34, 35 డివిజన్లలో మేయర్ విస్తృతంగా పర్యటించారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పట్టాలను అందించారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇందిరమ్మ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ అధికారులు సూచించిన మేరకు నిర్మాణా లు జరిపితే త్వరగా బిల్లులు మంజూరు జరుగుతాయని వివరించారు. నాయకులు కన్నం ప్రసన్నకృష్ణ, గూడేపు నాగరాజు, పత్తికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న మేయర్ పునుకొల్లు నీరజ

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

- సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మహ్మద్‌సలాం



సమావేశంలో మాట్లాడుతున్న మహ్మద్ సలాం

ఖమ్మం అర్బన్ అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యలపై సీపీఐ రాజీలేని పోరాటలు చేస్తుందని, ప్రజల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని సీపీఐ సీనియర్ నాయకుడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మహ్మద్‌సలాం అన్నారు. ఆదివారం గాంధీచౌక్‌లో త్రీటౌన్ సీపీఐ జనరల్ కౌన్సిల్ సమావేశం భూక్యా రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సలాం మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. ప్రజలను కులాల వైపు మళ్లించి రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకునే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీపీఐ వందేళ్ల పండుగను ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. ప్రతి ఇంటి నుంచి సభకు వచ్చే విధంగా సీపీఐ కార్యకర్తలుకృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు మేకల శ్రీనివాస్, త్రీటౌన్ ఏరియా కార్యదర్శి నూనెశశిధర్, త్రీటౌన్ సహాయ కార్యదర్శి ఎన్. విజయ్ కుమార్, బల్లేపల్లి సత్యనారాయణ, జెట్టి కృష్ణ, రామిశెట్టిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మమ్మకు పలువురి నివాళి

తిరుమలాయపాలెం, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): మండలంలోని సుబ్లేడుగ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు కూరపాటి లక్ష్మమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం వివిధ పార్టీల నేతలు లక్ష్మమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలువేసి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు రామసహాయం నరేష్‌రెడ్డి, మందడి ఇజ్రాయేల్, సీపీఐ జిల్లా నాయకుడు బీజీ క్లెమెంట్, రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ నల్లగట్టు యల్లయ్య, కేవీ రత్నం, చిలకబత్తిని కనకయ్య, మెంటెం వెంకటేశ్వర్లు, గండమాలసుందర్‌రావు, బత్తుల వెంకటనారాయణ తదితరులు నివాళులర్పించారు. ఆమె కుమారుడు విజయ్‌ను పరామర్శించారు.

సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



సీపీఎంలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం అర్బన్ అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేసేది సీపీఎం మాత్రమేనని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. స్థానిక సమస్యల ఇంటింటీ పరిశీలనలో భాగంగా ఆదివారం స్థానిక 52వ డివిజన్‌లో సభ ఏర్పాటు చేశారు. ఈసభలో డివిజన్‌కుచెందిన పలు కుటుంబాల వారు పి. సుభాష్ ఆధ్వర్యంలో సీపీఎం లో చేరగా వారికి సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్‌లు కండువలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా నున్నా మాట్లాడుతూ ఖమ్మం నగరం ఇపుడు ఇంత లా అభివృద్ధి చెందటానికి కారణంగా గతంలో సీపీఎం పరిపాలనే కారణం అన్నారు. మునిసిపల్ చైర్మన్‌గా 35 ఏళ్లపాటు పాలించిన చిర్రావూరి లక్ష్మీనర్సయ్య ముందుచూపుతో ఖమ్మం అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్రా శ్రీనివాసరావు, జిల్లాకమిటీ సభ్యులు బండారు రమేష్, టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, కార్పొరేటర్లు ఎల్లంపల్లి వెంకట్రావు, ఎర్రాగోపీ, వన్ టౌన్ కార్యదర్శి ఎస్‌కే నాగులుమీరా తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ సాధించే వరకూ ఉద్యమం చేస్తాం

- బీసీ సంఘం సీనియర్ నాయకుడు గుండాల కృష్ణ

ఖమ్మంచర్చికాంపౌండ్/ ఖమ్మం మార్కెట్, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించే వరకూ ఉద్యమం ఆగదని బీసీ సంఘం సీనియర్ నాయకుడు గుండాల కృష్ణ తెలిపారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన బీసీ కులాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు బిల్లుపై హైకోర్టు స్టే విధించడంతో బంద్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. రిజర్వేషన్ల అమలుకోసం కాంగ్రెస్, బీజేపీలు బంద్‌లో పాల్గొనడం వల్ల వారి బాధ్యత మరింత పెరిగిందన్నారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 9వషెడ్యూల్‌లో బిల్లు చేర్చడానికి ఉద్యమించాలని, బీజేపీపార్లమెంట్‌లో ఆబిల్లుఆమోదం పొందేందుకు బాధ్యత వహిచాలన్నారు. బంద్ విజయవంతానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈసమావేశంలో కూరాకుల నాగభూషణం, బొమ్మా రాజేశ్వరరావు, కత్తినెహ్రూ, మేకల సుగుణారావు, పెరుగు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుండాల కృష్ణ

రైతులపై ఆంక్షల ఉత్తర్వుల ప్రతుల దహనం



ప్రతులను దహనం చేస్తున్న బొంతు రాంబాబు

వైరా, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌ఫెడ్ పరిశ్రమ, నర్సరీల్లోకి రైతులకు అనుమతి లేకుండా ప్రవేశం లేదంటూ జారీ చేసిన ఉత్తర్వుల ప్రతులను తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైరాలో దహనం చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆయిల్‌ఫెడ్ సంస్థ జారీ చేసిన అప్రజాస్వామిక ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆయిల్‌ఫెడ్ సంస్థలో ఇటీవల కాలంలో వెలుగుచూసిన అవినీతి అక్రమాల వలె ఇంకా మరికొన్ని అక్రమ బాగోతాలు బయటకు వస్తాయనే భయంతోనే చీకటి ఉత్తర్వులను జారీ చేసిందని విమర్శించారు. సంస్థ ద్వారా రైతులకు సరఫరా చేసిన మొక్కల్లో 12వేల ఆఫ్‌టైప్ మొక్కలు వచ్చి రైతులకు కోట్లరూపాయల నష్టం జరిగిందని ఆరోపించారు. ఆసంస్థకి, ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినా స్పందించకుండా ఇప్పుడు ఈ చీకటి ఉత్తర్వులు జారీ చేయటాన్ని నిరసించారు. నాయకులు చింతనిప్పు చలపతిరావు, సంక్రాంతి నర్సయ్య, పాసంగులపాటి చలపతి రావు, వడ్లమూడి మధు, బాణోతు నద్యా, తోట నాగేశ్వరరావు, చిత్తారు వీరభద్రం తదతరులు పాల్గొన్నారు.

విజయవంతమైన బోడేపూడి వైద్యశిబిరం

వైరా, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వైరాలో ఆదివారం బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతంగా ముగిసింది. గత 124నెలల నుంచి క్రమం తప్పకుండా ప్రతినెలా మూడో ఆదివారం ఈ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నారు. షుగర్, బీపీ, కొలస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న వేలాదిమంది పేద, మధ్యతరగతి రోగులకు వైద్యపరీక్షలు చేసి నెలరోజులకు సరిపడా మందులను కేవలం రూ.100కు అందిస్తున్నారు. ప్రముఖ వైద్యులు చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు, గుర్రం రమణారెడ్డి రోగులను పరీక్షించారు.

ఈ సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, మాజీ ఎంపీపీ బొంతు సమత, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దీపావళిని ఆనందంగా జరుపుకోవాలి

- పునుకొల్లు నీరజ, మేయర్



ఖమ్మం, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఖమ్మం నగర ప్రజలు, వ్యాపారులకు దీపావళి సంబురాలను పిల్లా, పెద్దలతో ఆనందంగా గడుపుకోవాలని, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. నగర ప్రజలకు ఆమె దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడు పై విజయంగా జరిపే ఈదీపావళి నగరంలోని ప్రతి ఒక్కరి కుటుంబంలో వెలుగులు నింపాలని కోరారు. మన సంస్కృతి, సంప్రదాయాల్లో దీపావళి పండుగ ఎంతో ముఖ్యమైందని, అన్నివర్గాలు దీపావళి సంబరాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ దీపావళి పండుగతో ధనలక్ష్మి ఆర్థికంగా ప్రతి కుటుంబాన్ని ఆశీర్వదించాలని తెలిపారు.

ప్రజలు సిరిసంపదలతో వర్ధిల్లాలి

- జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ దొండపాటి



ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, రైతులకు, సహకార బ్యాంక్ ఖాతాదారులకు, సిబ్బందికి, సొసైటీల అధ్యక్షులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ జరుపుకొంటామని పేర్కొన్నారు. ప్రజల, రైతుల కుటుంబాలలో ఆనందపు ప్రగతికాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సుఖశాంతులతో, సిరిసంపదలతో తులతూగాలని మనసారా కోరారు. తగిన జాగ్రత్తలు పాటిస్తూ పటాకులు కాల్చాలని, ఇంటిల్లిపాది ఆనందంగా పండుగను జరుపుకోవాలని కోరారు.

శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న దండి సురేష్

ఏన్కూరు, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): బారత కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల అయిన సందర్భంగా ఈనెల 26 ఖమ్మంలో జరిగే శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. ఆదివారం మండల కార్యవర్గసమావేశం గోరంట్ల సత్యం ఇంటి వద్ద జిల్లాసమితి సభ్యుడు అమరనేని వీరభద్రం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శతాబ్ది ఉత్సవాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, 30దేశాలకు చెందిన అంతర్జాతీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ ఉత్సవాలకు ఏన్కూరు మండలం నుంచి భారీ ఎత్తున కదలాలని కార్యకర్తలను కోరారు. ఈసమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి యర్రాబాబు, మండల కార్యదర్శి జాగర్లముడి రంజిత్‌కుమార్, జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం, మండల కార్యవర్గ సభ్యుడు మాదినని వెంకన్న, పొన్నం రాంబాబు, తాళ్లూరి రమణ, మల్లెంపాటి కోటేశ్వరరావు, యల్లయ్య, మంకెన కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

వైరాకు డంపింగ్‌యార్డ్ ఎక్కడ?

» స్థల పరిశీలనతో సరిపెడుతున్న అధికారులు



వైరా నది సమీపంలో జాతీయ ప్రధాన రహదారి పక్కన డంప్ చేసిన మునిసిపాలిటీ చెత్త

వైరా, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీలో డంపింగ్‌యార్డు నిర్మాణానికి అవసరమైన స్థలం లభ్యం కావడం లేదు. 2018 ఆగస్టు రెండున ఈ మునిసిపాలిటీ ఏర్పడింది. ఇప్పటికే ఏడు సంవత్సరాలైనప్పటికీ డంపింగ్‌యార్డును ఏర్పాటుచేయలేదు. దీనికి అవసరమైన స్థలం లభ్యం కావడం లేదు. ఈ స్థలం కోసం ముగ్గురు జిల్లా కలెక్టర్లు, ఐఏఎస్‌లు అయిన ఇద్దరు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు దృష్టిసారించినప్పటికీ ఈ సమస్యకు ముగింపు లభించడం లేదు. జిల్లా అదనపు కలెక్టర్, మునిసిపల్ ప్రత్యేక అధికారి అయిన డాక్టర్ పి.శ్రీజ పలుచోట్ల డంపింగ్‌యార్డు కోసం స్థలాన్ని పరిశీలించి రెండునెలలవుతున్నప్పటికీ ఇంతవరకు ఈ సమస్య కొలిక్కి రాలేదు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మునిసిపాలిటీకి ఐదుకిలోమీటర్ల దూరంలో కనీసం నాలుగు నుంచి ఐదెకరాల స్థలంలో డంపింగ్‌యార్డు ఏర్పాటుచేయాలని అప్పటి కలెక్టర్ వీపీ.గౌతమ్ చర్యలు చేపట్టారు. నాటి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలికి డంపింగ్‌యార్డు స్థల సమస్యపై ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

గరికపాడు, కొండకొడిమల్లో చేతులు కాల్చుకున్న మునిసిపల్ అధికారులు..

వైరా మునిసిపాలిటీ చెత్తను దాదాపు 16కిలోమీటర్ల దూరంలో ఉన్న గరికపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములకు మునిసిపల్ చెత్తను అధికారులు తీసుకువెళ్లగా ఆ గ్రామ ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించారు. వైరా చెత్తను తమ గ్రామంలో వేయటానికి వీల్లేదని స్పష్టం చేశారు. చెత్తతో వెళ్లిన మునిసిపల్ వాహనాలను అడ్డుకున్నారు. దాంతో గత్యంతరం లేక ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. తిరిగి మళ్లీ దాదాపు 15కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండకొడిమ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల్లోకి మునిసిపల్ చెత్తను తరలించారు. అయితే కొండకొడిమ గ్రామస్థులు కూడా వైరా మునిసిపాలిటీ చెత్త వాహనాలను అడ్డుకున్నారు. ఆ సమయంలో మునిసిపల్ అధికారులు, సిబ్బందికి కొండకొడిమ గ్రామస్థులకు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఆ గ్రామానికి చెందిన కొందరిపై మునిసిపల్ కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మునిసిపాలిటీ చెత్త వాహనాలను అడ్డుకోవడమే కాకుండా తమ సిబ్బందిపై కొండకొడిమలోని కొంతమంది దౌర్జన్యం చేశారని కమిషనర్ చేసిన ఫిర్యాదు అప్పట్లో చర్చనీయాంశమైంది. చివరికి పోలీసులు విచారించి ఆ సమస్యను శాంతియుతంగా పరిష్కరించారు. మునిసిపల్ చెత్తను మాత్రం తిరిగి మళ్లీ అక్కడకు పంపించలేదు.

వైరా నదిలో పోస్తున్న మునిసిపాలిటీ చెత్త...

విధి లేని పరిస్థితుల్లో వైరాకు మూడుకిలోమీటర్ల దూరంలో జాతీయ ప్రధాన రహదారిలో ఉన్న వైరా నదిలో గత ఐదారేళ్ల నుంచి మునిసిపాలిటీ చెత్తను పోస్తున్నారు. ఈ చెత్తకు నిప్పు పెట్టిన సమయంలో దట్టమైన పొగ అలుముకొని వాహన చోదకులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. జాతీయ ప్రధాన రహదారి పక్కన డంపింగ్‌యార్డు ఉండడాన్ని అప్పటి కలెక్టర్ గౌతమ్ సీరియస్‌గా పరిగణించారు. వెంటనే స్థలాన్ని సేకరించాలని అప్పటి అదనపు కలెక్టర్ స్నేహలతను ఆదేశించారు.

కొడవటిమెట్ట రెవెన్యూలో గుర్తించిన స్థలం..

అప్పటి కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు వైరా రెవెన్యూ, మునిసిపల్ అధికారులు తల్లాడ రెవెన్యూ అధికారులను సమన్వయం చేసుకుని ఆ మండలంలోని కొడవటిమెట్ట రెవెన్యూ పరిధిలో రిజర్వాయర్ అలుగుల ముందు భాగంలో ఉన్న నాలుగు నుంచి ఐదెకరాల స్థలాన్ని డంపింగ్‌యార్డు కోసం గుర్తించారు. ఆ స్థలాన్ని డంపింగ్‌యార్డుకు తీసుకోవడం పట్ల కొడవటిమెట్ట(రెడ్డిగూడెం) దళితులు వ్యతిరేకించారు. ప్రభుత్వం ఆ భూముల్లో తమకు పట్టాలిచ్చిందని, ఇక్కడ డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయడానికి వీల్లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఆ స్థలంలోకి కొంతకాలం మునిసిపల్ చెత్తను తలించారు. వైరా నుంచి కొడవటిమెట్టలోని స్థలంలోకి మునిసిపల్ చెత్తను తరలించే మార్గమధ్యలో వైరా నది రెండు పాయలుగా విడిపోయి ఉంటుంది. వర్షాకాల సమయంలో రిజర్వాయర్ పొంగి ప్రవహించినప్పుడు వైరా నది వరద నీటితో పరవళ్లు తొక్కుతుంది. ఆ సమయంలో మునిసిపల్ చెత్త వాహనాలు అక్కడకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేదు. నదిలోని రెండు పాయలపై వంతెనలు నిర్మించేందుకు నిధుల కోసం ప్రభుత్వానికి అప్పటి కలెక్టర్ ప్రతిపాదనలు పంపించారు. ఆ వంతెనలకు మోక్షం లభించలేదు.

మొదటికొచ్చిన డంపింగ్‌యార్డు స్థల సమస్య..

ఈ క్రమంలో డంపింగ్‌యార్డు స్థల సమస్య మళ్లీ మొదటికొచ్చింది. సీఎంవోకు పంపించిన రూ.వందకోట్ల నిధుల మంజూరు ప్రతిపాదనలో కూడా డంపింగ్‌యార్డుకు నిధులను కోరారు. వైరా మండల పరిధిలో సోమవరం, బ్రాహ్మణపల్లి రెవెన్యూ గ్రామాలు, కొణిజర్ల మండలంలోని గుండ్రాతిమడుగు కొంతభాగం, దిద్దుపూడి, పల్లిపాడు, లాలాపురం రెవెన్యూ గ్రామాలున్నాయి. ఈ పరిధిలోనే డంపింగ్‌యార్డు కోసం స్థలాన్ని సేకరించాల్సి ఉంది. ఎక్కడా కూడా సరిపడా స్థల లభ్యత లేదు. ఇటీవల బదిలీ అయిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ కూడా ఈ సమస్యపై దృష్టిసారించినప్పటికీ పరిష్కారం లభించలేదు. ప్రస్తుత కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక దృష్టిసారించి స్థల సేకరణకు అదనపు కలెక్టర్ శ్రీజను ఆదేశించారు. ఆమె కొన్నిరోజుల కిందట మునలిమడుగు, వైరా రిజర్వాయర్ ప్రాంతంలో స్థలాలను పరిశీలించారు. ఆ తర్వాత కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్‌యాదవ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావుతో మాట్లాడి తల్లాడ, కొణిజర్ల మండలాల పరిధిలో స్థలాల అన్వేషణ చేపట్టారు. చివరికి పల్లిపాడులో 1.36ఎకరాల స్థల లభ్యత గుర్తించి జిల్లా కలెక్టర్‌కు అదనపు కలెక్టర్ శ్రీజ నివేదించేందుకు సిద్ధపడ్డారు. ఇప్పటికైనా స్థల సమస్యకు పరిష్కారం లభిస్తుందా లేదా అని సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

దీపావళి కానుకల పంపిణీ

» కల్లూరు సబ్‌కలెక్టర్ దంపతులు



గిఫ్ట్‌లను అందజేస్తున్న సబ్‌కలెక్టర్ దంపతులు

కల్లూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కల్లూరు పట్టణంలో ఆదివారం దీపావళి పండుగ సందర్భంగా సబ్‌కలెక్టర్ అజయ్‌యాదవ్ దంపతులచే పలువురు పేదలకు దీపావళి గిఫ్ట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబంలో దీపావళి ప్రమిదల కాంతులతో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చిన్న, పెద్ద కలిసి ఆనందంగా పండుగను జరుపుకోవాలని కోరారు. సాంప్రదాయకంగా వచ్చే ఈ పండుగను పిల్లల నుంచి పెద్ద వయస్సు వారు అందరూ ఆనందంగా జరుపుకుంటారన్నారు. టాపాసులు పేల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కల్లూరు సబ్‌కలెక్టర్ దంపతుల నివాసా గృహం విద్యుత్ దీపాల అలంకరణతో కళకళలాడింది.

మద్యం టెండర్ల దరఖాస్తు గడువు పెంపు

» ఈనెల 23వరకు దరఖాస్తుల స్వీకరణ
» 27న కలెక్టర్ సమక్షంలో లాటరీ
» ఆదేశాలు జారీ చేసిన ఎక్సైజ్ శాఖ రాష్ట్ర కమిషనర్ హరికిరణ్

ఖమ్మం సంక్షేమ విభాగం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మద్యం టెండర్లు దరఖాస్తుల గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు శనివారం అర్ధరాత్రి తర్వాత ఆదేశాలు జారీ అయ్యాయి. మద్యం దుకాణాలకు కనీస దరఖాస్తు ధర గతంలో రూ.2లక్షలు ఉండగా.. ఇప్పటి నోటిఫికేషన్‌లో మాత్రం రూ.3లక్షలు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు దరఖాస్తులు రాలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేవలం ఖమ్మం ఒకటో టౌన్ స్టేషన్ మినహా ఇతర ఎక్సైజ్‌స్టేషన్‌లో 60శాతానికి పరిమితమయ్యాయి. దీంతో ఎక్సైజ్‌శాఖ అధికారులు అనేక విధాలుగా వ్యాపారులతో సంప్రదింపులు జరిపారు. ఏపీ నుంచి వచ్చిన వ్యాపారులు సైతం ఖమ్మం నగరంలోని మద్యం దుకాణాలకే దరఖాస్తు చేశారు. ముందుగా ప్రకటించిన తుది గడువు ఈనెల 18వరకు 4,043 దరఖాస్తులు అందాయి. వాటిలో ఖమ్మం 1స్టేషన్‌కు 1169, ఖమ్మం రెండో స్టేషన్‌కు 670, నేలకొండపల్లి స్టేషన్ పరిధిలో 429, వైరా స్టేషన్ పరిధిలో 416, మధిర స్టేషన్ పరిధిలో 400, సత్తుపల్లి స్టేషన్ పరిధిలో 722, సింగరేణిలో 238 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. అయితే తెలంగాణ రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బెటర్‌గా దరఖాస్తులు నమోదు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష్యం మేరకు దరఖాస్తులు రాకపోవడంతో.. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ అధికారులు తుది గడువును పొడిగించారు. ఈనెల 23 వరకు దరఖాస్తులను స్వీకరించి ఈనెల 27న జిల్లా కలెక్టర్ల సమక్షంలో లాటరీ పద్ధతిన మద్యం దుకాణాలను రెండేళ్ల కాల పరిమితికి కేటాయించనున్నారు.

మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరించండి

» సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో మౌలిక వసతులు కల్పించాలంటే మునిసిపాలిటీ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక జవహర్ నగర్‌లో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో రూ.17లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లను ఆమె ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కమిషనర్ కొండ్రా నరసింహా, విద్యుత్ డీఈఈ ఎల్.రాములు, ఏఈ ఉబ్బన శరత్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

సత్తుపల్లిని దిగ్బంధం చేస్తాం

» బీజేపీని చూసి కాంగ్రెస్ మంత్రులు భయపడుతున్నారు
» బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు



సత్తుపల్లిరూరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఎస్సీ ఎస్టీ నాయకులను దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే సత్తుపల్లిని దిగ్బంధం చేస్తామని, దీపావళి సందర్భంగా బంద్‌కు పిలుపునిస్తామని బీజేపీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, బైరెడ్డి ప్రభాకరరెడ్డి అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ బీజేపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. సత్తుపల్లిలో బీజేపీ కార్యకర్తలపై జరిగిన ఘటన కాంగ్రెస్ పూర్తి వైఫల్యానికి నిదర్శనమని, బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడంలో కాంగ్రెస్ విఫలమైందని, ఇందుకు నిరసనగా చేపట్టిన బంద్‌లో ప్రజలు సైతం పాల్గొన్నారన్నారు. బంద్‌కు ముందురోజు వరకు అఖిల పక్షం ఆధ్వర్యంలో పాల్గొనేందుకు సిద్ధమయ్యామని, కానీ బీసీ నాయకుల సూచన మేరకు రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌లో జిల్లాలో బీజేపీ ఒంటరిగానే పాల్గొనడం చూసి కాంగ్రెస్ పార్టీ, మంత్రులు భయపడుతున్నారన్నారు. బీసీ సోదరులకు మద్దతుగా పాల్గొన్న తమ దళిత, గిరిజన నేతలపై కావాలని కాంగ్రెస్ పార్టీ దాడులకు పాల్పడిందన్నారు. రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్‌ను అమలు చేయాలని కోరుతున్నామని, ప్రజల కోసం తాము రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ ఘటనను జాతీయ ఎస్టీ, ఎస్సీ కమిషన్, జాతీయ నాయకులు, కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లామని, చట్టపరమైన చర్యలు తీసుకునేలా కోరామన్నారు. రాజకీయ ఒత్తిడులకు లోబడి కేసును పక్కదారి పట్టిస్తే తమ చత్రపతి వారసులను గుర్తుంచుకోవాలని, తాము కూడా దాడులు చేస్తే వారి గతేమిటని, దేశం కోసం, ధర్మంకోసం పనిచేసే బీజేపీ కార్యకర్త వందమందితో సమానమన్నారు. తమ పార్టీ జిల్లాలో ఎదుగుతుందనే అక్కసుతోనే కాంగ్రెస్ పార్టీ తరచూ తమపై దాడులకు దిగుతుందని, భయం ఎంటో తెలియదని, నమ్ముకున్న సిద్ధాంతం కోసం పనిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నంబూరి రామలింగేశ్వరరావు, ఈవీ.రమేష్, కొత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్ల ప్రవీణ్, నున్నా రవికుమార్, మున్నా మిశ్రా, పాలకొల్లు శ్రీను, పాలనాగ సురేందర్‌రెడ్డితో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'బోడేపూడి' వైద్యశిబిరం విజయవంతం

వైరా, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వైరాలో ఆదివారం బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతంగా ముగిసింది. గడచిన 12నెలల నుంచి క్రమం తప్పకుండా ప్రతినెలా మూడో ఆదివారం ఈ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నారు. షుగర్, బీపీ, కొలస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న వేలాదిమంది పేద, మధ్యతరగతి రోగులకు వైద్యపరీక్షలు చేసి నెలరోజులకు సరిపడా మందులను కేవలం రూ.100కు అందిస్తున్నారు. ప్రముఖ వైద్యులు చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు, గుర్రం రమణారెడ్డి రోగులను పరీక్షించారు. ఈ సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, మాజీ ఎంపీపీ బొంతు సమత, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఘనంగా గ్యార్మీ వేడుకలు

తల్లాడ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): తల్లాడలో పీర్ల దర్గా వద్ద ఆదివారం యాకుబ్‌షావలి గ్యార్మీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు, మహిళలు జెండాలుచేతబట్టి తల్లాడ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఐక్యతను చాటుతూ ప్రతి ఏడాది వేడుకలు జరుగుతాయని పీర్ల ముజావర్ షేక్ ఈసూబ్ తెలిపారు. అనంతరం సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్ మస్తాన్, బడేమియా, చాంద్‌పాషా, నాగుల్‌మీరా, ఖాన్, నాగులు, మెహరాజ్, అక్బర్, రఫి, షరీఫ్ పాషా, బాషా, బాబు మదార్, నజీర్, బాజీ, డాక్టర్ సైదా, చాంద్‌పాషా, షేక్ పాషా, బుడే, ఆటోజాని, యాకుబ్‌పాషా, లాలా, షేక్‌పైజాన్, షేక్ నన్నే తదితరులు పాల్గొన్నారు.

బాణసంచాతో ప్రయోగాలు చేయొద్దు

వైరా, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బాణసంచాతో ఎట్టి పరిస్థితుల్లో ప్రయోగాలు చేయవద్దని వైరా అగ్నిమాపక అధికారి అమరనేని శ్రీనివాసరావు సూచించారు. బాణాసంచాను కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పెద్దల తోడు లేకుండా పిల్లలను బాణాసంచా కాల్చనివ్వొద్దని వారిని నిరంతరం పర్యవేక్షించాలని, బాణాసంచాతో ప్రయోగాలు చేయవద్దని, స్వయంగా బాణాసంచాను తయారుచేసే ప్రయత్నాలు చేయకూడదన్నారు. టపాసులను అగ్గిపెట్టెలు, లైటర్లతో వెలిగించటం ప్రమాదకరమని హెచ్చరించారు. అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

కోనేరు మరణం కలచివేసింది: సండ్ర



కోనేరు నాని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్త కోనేరు నాని మరణం తనను తీవ్రంగా కలచివేసిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శనివారం పట్టణంలోని నాని నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా అనారోగ్యంతో మృతి చెందిన మోరంపూడి సత్యవర్ధన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఇటీవల మృతిచెందిన రేజర్లలోని నంద్యాల పుల్లారెడ్డి, సత్యావతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, షేక్ రఫీ, మల్లూరు అంకంరాజు, అమరవరపు కృష్ణారావు, చాంద్‌పాషా, రాజ్యలక్ష్మీ, ఖాసీం, నరుకుళ్ల శ్రీను, పర్వతనేని వేణు, గాదె సురేష్, జొన్నలగడ్డ కృష్ణ, గుండ్ర రఘు, కోట రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

ఇటీవల వివాహం జరుపుకున్న కిష్టారంలోని రవితేజ, గౌతమీ, పట్టణంలోని కార్తీక్ సాయి, తేజశ్విని దంపతులు, గాంధీనగర్‌కు చెందిన కరీముల్లా కుమారుడిని దీవించారు. అలాగే లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో నాగసాత్విక్, హెరీనా రెసెప్షన్‌లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

చింతకాని నుంచి 12 మంది లైసెన్స్ సర్వేయర్ల ఎంపిక

చింతకాని, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): చింతకాని నుంచి ఎన్నికైన 12 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు పొందిన వారంతా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. లైసెన్స్ పొందిన సర్వేయర్ల సేవలను ప్రభుత్వం భూ భారతి అమలులో భాగంగా వినియోగించుకోనుంది. రైతు భూ సరిహద్దులు వీరు సరిచేయనున్నారు.

డెయిరీ ద్వారా మాకు ఆర్థిక భరోసా వచ్చింది

» డిప్యూటీ సీఎం భట్టితో మహిళా పాడి రైతులు

బోనకల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇందిరా డెయిరీ ద్వారా తమకు ఆర్థిక భరోసా వచ్చిందని, మహిళా పాడి రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బోనకల్‌లో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క ఇందిరా డెయిరీ మహిళా రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల పాడి రైతులు తమ మనోగతాన్ని వెల్లడించారు. వారు మాట్లాడుతూ.. డెయిరి ద్వారా గేదెలను పంపిణీ చేయడం సంతోషమని, రోజుకు 18 లీటర్ల పాలను విక్రయిస్తున్నానని తెలిపారు. గేదెల ద్వారా పాలను లీటరు రూ.80 చొప్పున అమ్ముతున్నానని చెప్పారు. మహిళా రైతులు తెలిపిన అభిప్రాయాలను విన్న డిప్యూటీ సీఎం డెయిరి పరిశ్రమను బోనకల్‌లో ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని మహిళల జీవితాల్లో ఆర్థిక వెలుగులను నింపుతామని స్పష్టం చేశారు.

వైద్యం వికటించి ఇంటర్ విద్యార్థి మృతి

» గ్రామీణ వైద్యుడి ఇంటి ఎదుట బంధువుల ఆందోళన

చింతకాని, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ వైద్యుడు ఇచ్చిన ఇంజెక్షన్ వికటించి బాలుడు మృతి చెందాడని మృతదేహంతో బంధువులు వైద్యుడు ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. వివరాలు... మండల పరిధిలోని వందనం గ్రామానికి చెందిన మృతుడు ఉద్వి జశ్వంత్(17) ఖమ్మంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. జ్వరంతో బాధపడుతున్న జశ్వంత్‌ను అతని తండ్రి ఆదివారం కళాశాల నుంచి స్వగ్రామానికి తీసుకొచ్చాడు. రాత్రి అయిన జ్వరం తగ్గకపోవడంతో తండ్రి జశ్వంత్‌ను పక్క గ్రామం కొదుమూరులో ఉన్న గ్రామీణ వైద్యుడు వద్దకు తీసుకెళ్లాడు. పరీక్షించిన గ్రామీణ వైద్యుడు ఇంజక్షన్ ఇచ్చాడు. ఇంజక్షన్ ఇచ్చిన కాసేపటికే జశ్వంత్‌కు వాంతులు అయి కింద పడిపోవడంతో బంధువులు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స అందిస్తుండగా బాలుడు మృతిచెందాడు. గ్రామీణ వైద్యుడు ఇచ్చిన ఇంజక్షన్ వికటించే తమ బిడ్డ మృతిచెందాడని మృతుని తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు గ్రామీణ వైద్యుని ఇంటి ఎదుట మృతదేహాన్ని ఉంచి ఆందోళన నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న ఎస్‌ఐ వీరేందర్, ఏఎస్‌ఐ లక్ష్మణ్ ఘటనా ప్రాంతానికి చేరుకుని కుటుంబ సభ్యులతో చర్చిస్తున్నారు.

సీతారామ ప్రాజెక్టు నీళ్లను రాతోని చెరువుకు మళ్లించాలి

పెనుబల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గోదావరి నుంచి సీతారామ ప్రాజెక్టు ద్వారా పెనుబల్లి మండలానికి తరలిస్తున్న నీటితో రాతోని చెరువును నింపాలని పెనుబల్లి రైతులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. సీతారామ ప్రాజెక్టు కాల్వ డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం కోసం పెనుబల్లి మండలంలో అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. డిస్ట్రిబ్యూటరీ కాల్వలు ఏర్పాటుచేయడం వల్ల పంటపొలాలు కోల్పోవడం తప్ప రైతులకు ప్రయోజనం శూన్యమని, కానీ చెరువుకు సీతారామ నీటిని తరలించి ప్రస్తుతం ఉన్న చెరువు అలుగు, తూములు, కాల్వకు పటిష్టపరిస్తే రెండువేల ఎకరాలకు సాగునీరందుతుందని రైతులు వినతిపత్రంలో తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని రైతులకు తెలిపారు. పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా వెంకటేశ్వర్లు, కాటిని చెన్నకేశవ, మల్లెల శ్రీను, మల్లెల రాజా, శ్రీను, బొర్రా కోటేశ్వరరావు, చెన్నకేశవ పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసేవారినే పదవులు వరిస్తాయి

» డిప్యూటీ సీఎం భట్టి సమక్షంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



భట్టి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ముళ్లపాటి సీతరాములు

వైరా, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసేవారికి పదవులు వాటంతటవే వెతుక్కుంటూ వస్తాయని, వైరాలో పుట్టి పెరిగి రాజకీయ జీవితం ప్రారంభించిన తానే అందుకు ప్రత్యక్ష నిదర్శనమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం వైరాలో బీఆర్‌ఎస్ నుంచి మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ ముళ్లపాటి సీతరాములు, ప్రముఖ నాయకుడు డాక్టర్ కాపా మురళీకృష్ణ సహా వందలాదిమంది డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వైరా పట్టణం అనాథిగా కాంగ్రెస్ కంచుకోట అని, పరిసర గ్రామాల్లో వివిధ పార్టీలున్నప్పటికీ వైరాలో మాత్రం కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించారని భట్టి విక్రమార్క గత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకావాలని గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రాందాస్‌నాయక్‌ను గెలిపించారని, ప్రజల అంచనాల మేరకు కనివినీ ఎరుగని రీతిలో ప్రజాప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తాను ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, చీఫ్‌విప్‌గా, ఉపసభాపతిగా, రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, సీఎల్పీ నేతగా, ఈరోజు రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పనిచేయడం ప్రజలందరీ ఆశీస్సులతోనే సాధ్యమైందని పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ ప్రాంతమంతా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉందని తెలిపారు. నీటి ఎద్దడి సమయంలో సాగర్‌కాల్వల గేట్లు ఎత్తి వైరాకు నీళ్లు పారించామని, కేసులకు సైతం భయపడలేదని పేర్కొన్నారు. రూ.వందకోట్లతో సీతారామ ప్రాజెక్టు జలాలను వైరాకు తీసుకువచ్చామని అలాగే రూ.వందకోట్లతో వైరా కుడి, ఎడమకాల్వలను ఆధునీకరించామని గుర్తుచేశారు. జలగం వెంగళరావు, శీలం సిద్ధారెడ్డి వారసులుగా బొర్రా భద్రయ్య తదితర నాయకులు ఇక్కడ కాంగ్రెస్‌ను నిలబెట్టారని గుర్తుచేశారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. వైరాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 25ఎకరాల విస్తీర్ణంలో రూ.200కోట్లతో నిర్మిస్తామని, రూ.37కోట్లతో వందపడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నామని, వైరా పట్టణ అభివృద్ధికి రూ.15కోట్లు కేటాయించామని, ఇంకా అన్నివిధాలుగా వైరాను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వైరాలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీని మంజూరు చేయాలని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కోరగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతరాములు, బాణోతు బాలాజీ, పుల్లయ్య పాల్గొన్నారు.



భట్టి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన డాక్టర్ కాపా మురళీకృష్ణ

రైతులపై ఆంక్షల ఉత్తర్వుల ప్రతుల దహనం

వైరా, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌ఫెడ్ పరిశ్రమ, నర్సరీల్లోకి రైతులకు అనుమతి లేకుండా ప్రవేశం లేదంటూ జారీ చేసిన ఉత్తర్వుల ప్రతులను తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైరాలో దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆయిల్‌ఫెడ్ సంస్థ జారీ చేసిన అప్రజాస్వామిక ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆయిల్‌ఫెడ్ సంస్థలో ఇటీవల కాలంలో వెలుగుచూసిన అవినీతి అక్రమాల వలె ఇంకా మరికొన్ని అక్రమ బాగోతాలు బయటకు వస్తాయనే భయంతోనే చీకటి ఉత్తర్వులను జారీ చేసిందని విమర్శించారు. సంస్థ ద్వారా రైతులకు సరఫరా చేసిన మొక్కల్లో 12వేల ఆఫ్‌టైప్ మొక్కలు వచ్చి రైతులకు కోట్లరూపాయల నష్టం జరిగిందని ఆరోపించారు. నాయకులు చింతనిప్పు చలపతిరావు, సంక్రాంతి నర్సయ్య, పాసంగులపాటి చలపతిరావు, వడ్లమూడి మధు, బాణోతు నద్యా, తోట నాగేశ్వరరావు, చిత్తారు వీరభద్రం పాల్గొన్నారు.

ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్‌లో జేవీఆర్ విజేత

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో ఈనెల 17,18వ తేదీలలో నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలలో సత్తుపల్లిలోని జేవీఆర్ ప్రభుత్వ కళాశాల వరంగల్ జట్టుపై 2-0తేడాతో విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. 26కళాశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో విజేత జట్టుకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే.ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, క్రీడాబోర్డు కార్యదర్శి ప్రొఫెసర్ యనమాల వెంకయ్యలు అభినందిస్తూ బహుమతి అందించారు. ఈ సందర్భంగా విజయంలో ముఖ్యపాత్ర పోషించిన పీడీ డాక్టర్ చీపు పూర్ణచంద్రరావు, కోచ్‌లు పూనెం నాగరాజు, దారబోయిన సురేందర్‌లను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.గోపీ అభినందించారు.